# ఏపీపీఎస్సీ గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తన 5వ నావిగేషన్ ఉపగ్రహం IRNSS – 1E ను PSLV – C – 31 ఉపగ్రహ వాహకనౌక ద్వారా 2016, జనవరి 20న అంతరిక్షంలోకి పంపింది. ఈ IRNSS ఉపగ్రహాల వ్యవస్థను భారత ప్రధాని నరేంద్ర మోదీ ఏ పేరుతో జాతికి అంకితం చేశారు?

1) నావిక్ 2) సేవక్ 3) ఉజ్వల్ 4) నియోగ్

**2.** 67వ భారత గణతంత్ర దినోత్సవానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిన్ హాలాండ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఫ్రాంకోయిన్ చండీగఢ్‌లో రాక్ గార్డెన్ కూడా సందర్శించారు.

2) ఈ వేడుకలకు ఇతడితోపాటు ఫ్రాన్స్ సైన్యం కూడా పాల్గొంది.

3) ఈ వేడుకలకు హాజరైన ఇతడు ఫ్రాన్స్ 4వ అధ్యక్షుడు.

4) పైవన్నీ

**3.** ఇటీవల జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం (జనవరి 25) సందర్భంగా ఎన్నికల సంఘం ఓటరు టోల్ ఫ్రీ నంబరును విడుదల చేసింది. ఆ నెంబరెంత?

1) 1950 2) 1951 3) 1952 4) 1947

**4.** 2016, జనవరి 30న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ప్రారంభమైన ప్రోకబడ్డీ లీగ్ సీజన్ – 3 గురించి కిందివాటిలో సరికానిది?

1) తెలుగు టైటాన్స్ యజమాని రామనేని శ్రీ.

2) ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ గీతాన్ని ఆలపించారు.

3) ప్రోకబడ్డీలో హరియాణకు చెందిన ఆటగాళ్లు ఎక్కువ.

4) మొత్తం జట్ల సంఖ్య 8.

**5.** ఏ దేశానికి ఇటీవల తొలిసారిగా సయ్ ఇంగ్–వెన్ (Tsai Ing–Wen) అనే మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు?

1) మలేసియా 2) దక్షిణ కొరియా 3) హాంకాంగ్ 4) తైవాన్

**6.** కిందివాటిలో భారత్ మొదటి ఆయుర్వేద ఔషధం మధుమేహం కోసం BGR – 34ను రూపొందించిన సంస్థ?

1) నేషనల్ బొటానికా రిసెర్చ్ ఆఫ్ ఇండియా (NBRI)

2) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్, ఏరోమాటిక్ ప్లాంట్స్ (CIM)

3) CSIR

4) పైవన్నీ

**7.** 2016, ఫిబ్రవరి 21న నరేంద్ర మోదీ 'శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్'ను చత్తీస్‌గఢ్‌లోని డోంకర్ గఢ్ బ్లాకులో ప్రారంభించారు. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) 200 గ్రామాలను పట్టణాలుగా తీర్చిదిద్దుతారు.

2) గ్రామాల్లోని వలసలను ఆపడం దీని ఉద్దేశం.

3) ఇది అంబేద్కర్ వాల్మీకి యోజన పథకం స్థానంలో వచ్చింది.

4) అన్నీ

**8.** ఐక్యరాజ్య సమితి విపత్తు ముప్పు నియంత్రణ కార్యాలయం (UNISDR) 2016, ఫిబ్రవరిలో విడుదల చేసిన నివేదిక ప్రకారం కిందివాటిలో సరికానిది?

1) 2015లో విపత్తుల వల్ల నష్టపోయిన దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉంది.

2) 2015లో విపత్తుల వల్ల భారత్‌లో 2800 మంది మరణించారు.

3) 2015లో విపత్తుల వల్ల భారత్‌లో రూ.22,000 కోట్ల నష్టం వాటిల్లింది.

4) 2015లో భారత్‌లో 19 విపత్తులు సంభవించాయి.

**9.** 2016, ఫిబ్రవరిలో జరిగిన 12వ దక్షిణాసియా క్రీడల్లో భారత్ మొత్తం 308 (188 + 90 + 30) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. అయితే కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) భారత్‌లో దక్షిణాసియా క్రీడలు జరగడం ఇది అయిదోసారి.

బి) 13వ దక్షిణాసియా క్రీడలు నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలో జరుగుతాయి.

సి) దీని మస్కట్ టీ ఖోర్‌లో ఖడ్గమృగం కనిపిస్తుంది.

డి) ఈ క్రీడలు అసోం, పశ్చిమ్ బంగా రాష్ట్రాల్లో జరిగాయి.

ఇ) ఈ క్రీడల్లో సార్క్‌లోని సభ్యదేశాలు మాత్రమే పాల్గొంటాయి.

1) ఎ, బి　　2) ఎ, ఇ　　3) బి, డి　　4) ఎ, డి

**10.** 11వ అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష 2016, ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు విశాఖపట్నంలో జగింది. అయితే కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

ఎ) మనదేశంలో తొలి సమీక్ష 2001లో కేరళ తీరంలో జరిగింది.

బి) ఈ కార్యక్రమం ప్రచారకర్తలుగా అమితాబ్ బచ్చన్, కంగనా రనౌత్ ఎంపికయ్యారు.

సి) ఈ సమీక్షలో INS విక్రమాదిత్య చివరిసారిగా తన విధి నిర్వహణలో పాల్గొంది.

డి) INS విరాట్‌ను బ్రిటన్ నుంచి కొనుగోలు చేశారు.

1) ఎ, డి　　2) సి, డి　　3) ఎ, బి, సి　　4) పైవన్నీ

**11.** బ్రైన్ ప్రైజ్ 2016ను కిందివారిలో ఎవరు పొందనివారు?

1) తిమోతి బ్లిస్　　2) కోలింగ్ రిడ్జ్　　3) రిచర్డ్ మోరిస్　　4) థామస్ గౌర్

**12.** 2015 సంవత్సరానికి 63వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం 2016, మార్చి 27న ప్రకటించింది. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఉత్తమ చిత్రం బాహుబలి

2) ఉత్తమ దర్శకుడు రాజమౌళి

3) ఉత్తమ నటుడు అమితాబ్ బచ్చన్ (పింక్ చిత్రం)

4) ఉత్తమ నటి కంగనా రనౌత్ (తను వెడ్స్ మను చిత్రం)

**13.** రాష్ట్రంలో అందరికీ డిజిటల్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో చేపట్టిన ప్రాజెక్టు ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ గురించి కిందివాటిలో సరైంది-

1) దీని మొదటి దశను మార్చి 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లాలో ప్రారంభించారు.

2) ఈ ప్రాజెక్ట్ ద్వారా 25 ఎంబీపీఎస్‌తో ఇంటర్నెట్ సౌకర్యం.

3) 145 రూపాయలకే 3 రకాల సేవలు.

4) AP ఫైబర్ నెట్ లిమిటెడ్ IT సంస్థ సిస్కోతో కలిసి 333 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టింది.

**14.** భారత వైమానిక దళం తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఐరన్ ఫిస్ట్ – 2016 ప్రదర్శన రాజస్థాన్‌లోని పొఖ్రాన్‌లో 2016, మార్చి 18న జరిగింది. ఈ ప్రదర్శనలో 180 యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. అయితే ఈ ఫిస్ట్‌లో తొలిసారిగా ఒక క్షిపణిని ప్రదర్శించారు. దీని పేరేంటి?

1) పృథ్వీ – 1 2) ఆకాష్ 3) అద్మి – 1 4) త్రిశూల్

**15.** 2016, మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలని ఏ రాష్ట్ర శాసనసభలో తీర్మానించారు?

1) బిహార్ 2) తమిళనాడు 3) తెలంగాణ 4) ఆంధ్రప్రదేశ్

**16.** ఓజోన్ పొర మందాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?

1) హైక్రాన్స్ 2) డాప్సన్ 3) కేసల్ 4) జిల్

**17.** 2016, ఏప్రిల్ 12న గ్లోబల్ టైగర్ ఫోరం (GTF) తొలిసారిగా తన నివేదికలో పులుల సంఖ్య పెరిగిందని తెలిపింది. ఇంతకీ ప్రపంచంలో, భారత్‌లో మొత్తం ఎన్ని పులులు ఉన్నాయో వరుసగా గుర్తించండి.

1) 3890, 3200 2) 3200, 2226

3) 3890, 4334 4) 3890, 2226

**18.** 2016, ఏప్రిల్ 5న బిహార్‌లో సంపూర్ణ మద్య నిషేధం విధించారు. అయితే బిహార్ కాకుండా భారత్‌లో ఇంకా ఎన్ని రాష్ట్రాలు సంపూర్ణ మద్యనిషేధాన్ని పాటిస్తున్నాయి?

1) 3 2) 4 3) 5 4) 6

**19.** దేశంలో వేగవంతమైన రైలును 2016, ఏప్రిల్ 5న కేంద్ర రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభు ప్రారంభించారు. దీని గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఇది తొలి హైస్పీడ్ రైలు

2) దీని పేరు గతిమాన్ ఎక్స్‌ప్రెస్

3) ఇది దిల్లీ – ఆగ్రా నగరాల మధ్య నడుస్తుంది

4) దీని వేగం గంటకు 160 కి.మీ.

**20.** 2016, ఏప్రిల్‌లో కిందివాటిలో ఏ దేశంలో భూకంపం సంభవించలేదు?

1) జపాన్ 2) చైనా 3) ఈక్వెడార్ 4) ఇరాన్

**21.** ప్రపంచంలో అతిచిన్న థర్మామీటర్‌ను రూపొందించిన శాస్త్రవేత్తలు ఏ విశ్వవిద్యాలయానికి చెందినవారు?

1) యూనివర్సిటీ ఆఫ్ మాంట్రియాల్ 2) కేంబ్రిడ్జి యూనివర్సిటీ

3) ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ 4) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

**22.** 2016 మేలో వైస్ అడ్మిరల్ సునీల్ లాంబా భారత నౌకాదళం కొత్త అధిపతిగా నియమితులయ్యారు. ఆర్.కె. ధోవన్ స్థానంలో ఈ నియామకం జరిగింది. అయితే సునీల్ లాంబా అంతకు ముందు ఏ నౌకాదళ కమాండర్‌గా బాధ్యతలు వహించారు?

1) తూర్పు 2) పశ్చిమ 3) ఉత్తర 4) దక్షిణ

**23.** 2016 మేలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 155వ జయంతి వేడుకలను ఏ నగరంలో నిర్వహించారు?

1) గాంగ్జూ 2) ప్యారిస్ 3) కైరో 4) లండన్

**24.** 2016 మేలో లండన్‌లోని మేడం టుస్సాడ్ మ్యూజియంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ మైనం ప్రతిమను ప్రతిష్ఠించారు. అయితే భారత్ నుంచి మోదీ కాకుండా ఇంకా ఎంతమంది రాజకీయ నేతల విగ్రహాలు ఇక్కడ కొలువు దీరాయి?

1) 0 2) 1 3) 2 4) 4

www.eenadupratibha.net

**25.** 2016 మేలో అక్షయ తృతీయ సందర్భంగా ప్రభుత్వం రెండు రకాల బంగారు నాణేలను తయారు చేసింది. ఒకదానిపై మహాత్మాగాంధీ చిత్రం, మరొకదానిపై అశోక చక్రాన్ని ముద్రించారు. అయితే మహాత్మాగాంధీ చిత్రాన్ని ఎన్ని గ్రాముల బంగారు నాణేంపై ముద్రించారు?

1) 5 గ్రా. 2) 10 గ్రా. 3) 3 గ్రా. 4) 2 గ్రా.

**26.** గూగుల్ సంస్థ, టాటా గ్రూప్ సంయుక్తంగా ప్రారంభించిన గ్రామీణ మహిళల సాధికారత అభివృద్ధి పథకం 'ఇంటర్‌నెట్ సతి'ని మొదట ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) పశ్చిమ్ బంగా 2) ఆంధ్రప్రదేశ్

3) అసోం 4) అరుణాచల్ ప్రదేశ్

**27.** ఇటీవల ఆవర్తన పట్టికలో చేర్చిన మూలకాల్లో లేనిది?

1) నిహూనియం 2) మాస్కోనియం 3) టెన్నిసన్ 4) నొబెలియం

**28.** 2016, జూన్‌లో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 500 సూపర్ కంప్యూటర్ జాబితాలో చైనా కంప్యూటర్ సన్ వే–తైహూ లైట్ అగ్రస్థానంలో నిలిచింది. దీని గురించి కిందివాటిలో సరికానిది?

1) దీన్ని నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఆఫ్ పార్‌లిల్ కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అనే సంస్థ అభివృద్ధి చేసింది.

2) దీన్ని పూర్తిగా చైనా ప్రాసెసర్లతోనే రూపొందించారు.

3) దీని సామర్థ్యం సెకనుకు 93 పెటా ఫ్లాప్‌లు.

4) 100 పెటా ఫ్లాప్‌లను మించిన వేగాన్ని సాధించిన మొదటి సూపర్ కంప్యూటర్ ఇదే.

**29.** 2016 జూన్‌లో భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా అనిల్ కుంబ్లేను నియమించారు. కుంబ్లే గురించి కిందివాటిలో సరికానిది?

ఎ) కుంబ్లే ఆధ్వర్యంలో మొదటిసారిగా ఇండియా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది.

బి) ఆయనను జంబో అని కూడా పిలుస్తారు.

సి) టెస్ట్ మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు సాధించిన ఏకైక బౌలర్.

డి) ఆయన టెస్టుల్లో 619 వికెట్లు సాధించారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి 3) ఎ, సి 4) ఎ, డి

**30.** 2016 జూన్‌లో EU కూటమి నుంచి బ్రిటన్ బయటకు వచ్చేసింది. ప్రజాభిప్రాయ సేకరణలో బ్రిటన్ పౌరులు BREXITకు అనుకూలంగా 51.9% ఓట్లు వేశారు. అయితే బ్రిటన్ కూటమి అంటే?

1) ఇంగ్లండ్, ఉత్తర ఐర్లాండ్, స్కాట్లాండ్ 2) ఇంగ్లండ్, వేల్స్, ఐర్లాండ్

3) ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్లాండ్ 4) ఇంగ్లండ్, వేల్స్, స్కాట్లాండ్, ఉత్తర ఐర్లాండ్

**31.** భారత్‌లో ఎగుమతుల విషయంలో ఇంటర్నెట్ 'డాటా టాగింగ్' ఉన్న మొదటి భారత నౌకాశ్రయం ఏది?

1) ముంబయి (నవసేన) 2) కోచి 3) కాండ్లా 4) చెన్నై

**32.** టర్కీలో 2016, జులై 15న ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసి అధికారం కైవసం చేసుకునేందుకు సైన్యంలోని అసంతృప్తి వర్గం చేసిన తిరుగుబాటు ప్రయత్నం విఫలమైంది. తిరుగుబాటుకు వ్యతిరేకంగా ప్రజలే ఎదురుదాడి చేశారు. అయితే టర్కీ అధ్యక్ష సైనిక దళాధిపతులు వరుసగా–

1) ఫెతుల్లా గులెన్, రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్

2) రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్, ముస్తాఫాకెమాల్ పాషా

3) హులుసి అకార్, ముస్తాఫాకెమాల్ పాషా

4) రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్, హులుసి అకార్

**33.** 2016, జులై 12న దక్షిణ చైనా సముద్రంలో చారిత్రక హక్కులు ఉన్నాయన్న చైనా వాదనకు ఎలాంటి ప్రాతిపదిక లేదని శాశ్వత మధ్యవర్తి న్యాయస్థానం తీర్పు చెప్పింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

ఎ) ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సముద్రం.

బి) దక్షిణ చైనా సముద్రం పసుపు సముద్రంలో ఒక భాగం.

సి) స్ప్రార్ట్‌లో దీవుల పై ఫిలిప్పిన్స్ అంతర్జాతీయ న్యాయస్థానానికి వెళ్లింది.

డి) దక్షిణ చైనా సముద్రం "U" ఆకారంలో ఉంటుంది.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**34.** సాయుధ దళాల ప్రత్యేక అధికార AFSDA చట్టం కింద కల్లోలిత ప్రాంతాల్లో పోలీసులు, సైనిక బలగాలు అధిక బల ప్రయోగాన్ని ఉపయోగించడానికి, ప్రతీకార చర్యలకు దిగడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

ఎ) 1957, సెప్టెంబరు 11న ఈ చట్టాన్ని తీసుకువచ్చారు.

బి) ఈ చట్టాన్ని మొదట నాగాలాండ్‌లో ప్రవేశపెట్టారు.

సి) 2005లో బి.పి. జీవన్ రెడ్డి కమిటీ ఈ చట్టానికి తన మద్దతు తెలిపింది.

డి) వీరప్ప మొయిలీ సారథ్యంలోని రెండో పరిపాలనా సంస్కరణల సంఘం ఈ చట్టాన్ని రద్దు చేయాలని చెప్పింది.

1) ఎ, బి 2) ఎ, సి 3) బి, సి 4) బి, డి

**35.** 11వ అంతరాష్ట్ర మండలి సమావేశం 2016, జులై 16న న్యూదిల్లీలో జరిగింది. దీని గురించి కిందివాటిలో సరికానిది?

ఎ) 10 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సమావేశం జరిగింది.

బి) 263 అధికరణ కింద ప్రధానమంత్రి ఏర్పాటు చేస్తారు.

సి) అంతరాష్ట్ర మండలి స్థాయి సంఘానికి ప్రధానమంత్రి ఛైర్మన్.

డి) అంతరాష్ట్ర మండలిని 1990లో ఏర్పాటు చేశారు.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**36.** ఆగస్టు 6, 2016న చైనా విజయవంతంగా పరీక్షించిన మొదటి ఉపగ్రహం పేరు ఏమిటి?

1) టియాన్‌గాంగ్ – 1 2) టియాన్‌హే – 1
3) టియాన్‌గాంగ్ – x 4) టియాన్‌హే – 2

**37.** భారత్‌లోని మొదటి జీవ సంపీడ్యం చెందించిన గ్యాస్ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) ముంబయి 2) పుణె 3) చెన్నై 4) మధుర

**38.** భారత్‌లో 'క్రైమ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్కింగ్ సిస్టం (CCTNS)'ను మొదట ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక 3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్

**39.** నిర్దేశిత బ్రాండ్ బాండ్ సర్వీసుల విషయంలో ఆసియా పసిఫిక్ దేశాల్లో భారత్ ప్రస్తుత స్థానం?

1) 32 2) 24 3) 39 4) 42

**40.** భారత్‌లో నేరస్థుల జన్యు ఆధారిత వివరాలను నమోదు చేసిన మొదటి రాష్ట్రం-

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) తమిళనాడు 4) కర్ణాటక

**41.** మొదటి IOT (Internet of Things) ఇండియా కాంగ్రెస్ సమావేశాలు ఇటీవల ఏ నగరంలో జరిగాయి?

1) బెంగళూరు 2) ముంబయి 3) లఖ్‌నవూ 4) పట్నా

**42.** INSAI – 3DR అభివృద్ధి చేసిన వాతావరణ పరిశోధనా ఉపగ్రహాన్ని, భారత్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఏ వాహక నౌక ద్వారా విజయవంతంగా ప్రయోగించింది?

1) PSLV – F05 2) GSLV – F05
3) LSLV – D05 4) GSLV – D0G

**43.** భారత్‌లోని బ్యాంకింగ్ రంగంలో 'సాఫ్ట్‌వేర్ రోబోటిక్స్' అనే పవర్ బ్యాంకింగ్ ఆపరేషన్స్‌లను ప్రారంభించిన బ్యాంకు ఏది?

1) HDFC 2) ICICI 3) IDBI 4) CITY

**44.** 'పరమ – ఇషాన్' సూపర్ కంప్యూటర్‌ను ఇటీవల భారత మానవ వనరుల శాఖామంత్రి ప్రకాష్ జవదేకర్ ఏ సంస్థలో జాతికి అంకితం చేశారు?

1) IIT ముంబయి 2) IIT గువహటి 3) IIT హైదరాబాద్ 4) IIT ఖరగ్‌పూర్

**45.** CSIR (The Counsil of Scientific and Industrial Research) తన ప్లాటినం జుబ్లీ ఉత్సవాలను ఏ రోజున నిర్వహించింది?

1) సెప్టెంబరు 26, 2016 2) సెప్టెంబరు 16, 2016
3) సెప్టెంబరు 5, 2016 4) సెప్టెంబరు 23, 2016

**46.** 2016, నవంబరు 1న వాతావరణ మార్పులు, నీరు, వ్యవసాయం, ఆహార భద్రతపై అంతర్జాతీయ సదస్సును ఇక్రిశాట్ ఎక్కడ ప్రారంభించింది?

1) దిల్లీ 2) హైదరాబాద్ 3) బెంగళూరు 4) విజయవాడ

**47.** ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ బావుల నుంచి అక్రమంగా సహజ వాయువు (గ్యాస్)ను ఉత్పత్తి చేసినందుకు రియలన్స్ ఇండస్ట్రీస్, దాని భాగస్వామ్య సంస్థలకు ఎన్ని కోట్ల రూపాయల జరిమానా విధిస్తూ కేంద్రప్రభుత్వం నోటీసు జారీ చేసింది?

1) రూ.10,000 కోట్లు 2) రూ.10,800 కోట్లు
3) రూ.10,400 కోట్లు 4) రూ.11,400 కోట్లు

**48.** 5వ అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం డిసెంబరు 23, 24, 25 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నగరంలో నిర్వహిస్తున్నట్లు మండలి బుద్ధ ప్రసాద్ వెల్లడించారు?

1) విశాఖపట్నం 2) విజయవాడ 3) తిరుపతి 4) అమరావతి

**49.** సెప్టెంబరు 14, 2016న భారత్ – అఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య కుదిరిన ప్రధానమైన ఒప్పందం-

1) సౌరశక్తి రంగంలో సహకారం 2) నేరస్థుల అప్పగింత
3) వైద్య రంగంలో సహకారం 4) ఔషధాల సరఫరా

**50.** దేశంలో మొదటి రైల్వే మహిళా మంత్రి ఎవరు?

1) సుష్మాస్వరాజ్ 2) వి.ఎస్. రమాదేవి
3) మమతా బెనర్జీ 4) బృందా కారత్

**51.** ప్రాథమిక హక్కులకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఇంగ్లండ్ రాజు కింగ్‌జాన్ ఎడ్వర్డ్ జారీ చేసిన హక్కుల పత్రం క్రీ.శ.1215లో 'మాగ్నా కార్టా'గా పేరొందింది.
2) అమెరికా రాజ్యాంగ సభ 'బిల్ ఆఫ్ రైట్స్' పేరుతో 1791, డిసెంబరు 15న హక్కుల ప్రకటనను ధ్రువీకరించింది.
3) అమెరికా రాజ్యాంగ పితామహుడైన జేమ్స్ మాడిసన్ 'బిల్ ఆఫ్ రైట్స్'ను రూపొందించారు.
4) బ్రిటిష్ పార్లమెంట్ మహావిప్లవం కంటే ముందే ప్రజల రాజకీయ, పౌరహక్కులను గుర్తించింది.

**52.** కింది వ్యాఖ్యల్లో సరికానిది ఏది?

1) 'భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కులు పునాదిరాళ్లు' – నానీ పాల్కీవాలా

2) 'ప్రభుత్వ గొప్పదనం అది ప్రజలకు అందించే ప్రాథమిక హక్కులపై ఆధారపడి ఉంటుంది' – హెచ్.జె. లాస్కి

3) 'ప్రాథమిక హక్కులు రాజ్యాంగం వ్యక్తులకు కల్పించిన చెక్కులు' – కె.టి. షా

4) 'ప్రాథమిక హక్కులు ప్రభుత్వాలు రూపొందించే సాధారణ చట్టాల కంటే సర్వోన్నతమైనవి'. – పతంజలి శాస్త్రి

**53.** ప్రాథమిక హక్కులకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) 1895లో 'స్వరాజ్' బిల్లు ద్వారా బాలగంగాధర్ తిలక్ ప్రాథమిక హక్కులను డిమాండ్ చేశారు.

2) 1922లో 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ హక్కుల గురించి ప్రస్తావించారు.

3) 1931లో కరాచీలో వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన జరిగిన ఐఎన్‌సీ సమావేశం ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని ఆమోదించింది.

4) 1944లో జె.బి. కృపలానీ అధ్యక్షతన ఉన్న కమిటీ ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘంగా పేరొందింది.

**54.** సుఖ్‌దేవ్ సింగ్ – భగత్‌రాయ్ కేసు (1975) ద్వారా సుప్రీం కోర్టు పేర్కొన్న రాజ్యసంస్థ పరిధిలో లేనిది ఏది?

1) ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ (ONGC)

2) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (LIC)

3) 1980 కో–ఆపరేటివ్ సొసైటీ చట్టం ద్వారా నమోదైన సంస్థ

4) ఇండస్ట్రియల్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ (IFC)

**55.** ప్రాథమిక హక్కులు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకంగా లభిస్తాయే తప్ప ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు వ్యక్తులకు వ్యతిరేకంగా లభించవని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పు ఇచ్చింది?

1) షాందాసాని – సెంట్రల్ బ్యాంక్ కేసు

2) రాంగోపాల్ పూజారి – స్టేట్ ఆఫ్ బీహార్ కేసు

3) రాజస్థాన్ విద్యుత్ బోర్డ్ – మోహన్‌లాల్ కేసు

4) ఎ.ఆర్. అంతులే – ఆర్.ఎస్. నాయక్ కేసు

**56.** భారత రాజ్యాంగ రచనలో ప్రాథమిక హక్కుల గురించి సరికానిది ఏది?

1) ప్రాథమిక హక్కుల ఉపసంఘం అధ్యక్షులు – జె.బి. కృపలానీ

2) ప్రాథమిక హక్కుల సమన్వయ సంఘం అధ్యక్షులు – సర్‌తేజ్ బహదూర్ సప్రూ

3) ప్రాథమిక హక్కుల రక్షణ కమిటీ అధ్యక్షులు – జాన్ సైమన్

4) ప్రాథమిక హక్కుల సలహా సంఘం అధ్యక్షులు – సర్దార్ వల్లభాయ్ పటేల్

**57.** కిందివాటిలో విదేశీయులకు వర్తించని ప్రాథమిక హక్కు ఏది?

1) చట్టం ముందు అందరూ సమానులే – నిబంధన 14

2) మత స్వేచ్ఛా హక్కు – నిబంధన 25

3) ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు – నిబంధన 16

4) అక్రమ శిక్షలకు వ్యతిరేకంగా రక్షణ – నిబంధన 20

**58.** కిందివాటిలో ఆస్తి హక్కు గురించి సరికానిది ఏది?

1) 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 1978లో ప్రాథమిక హక్కుల జాబితా నుంచి ఆస్తి హక్కును తొలగించారు.

2) ప్రస్తుతం రాజ్యాంగంలో 12వ భాగంలో 300(A) నిబంధనలో ఆస్తిహక్కు ఉంది.

3) ప్రస్తుతం ఆస్తి హక్కును చట్టబద్ధంగా రాజ్యాంగంలో పొందుపరిచారు.

4) 44వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఇందిరా గాంధీ హయాంలో చేశారు.

**59.** ప్రాథమిక హక్కుల్లో 13వ నిబంధన గురించి కిందివాటిలో సరికానిది–

1) ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన చట్టాలు చెల్లవు.

2) ప్రాథమిక హక్కులను ప్రభుత్వాలు అమలు చేయాలి.

3) రాజ్యాంగం అమల్లోకి రాకముందు చట్టాలను పరిశీలించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది.

4) 13వ నిబంధనలో ఉన్న న్యాయ సమీక్షాధికారాన్ని భారత్ ఇంగ్లండ్ నుంచి గ్రహించింది.

**60.** ప్రాథమిక హక్కుల సవరణకు సంబంధించిన కేసుల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) ప్రాథమిక హక్కులను సవరించాలంటే ప్రత్యేక రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలి – గోలక్ నాథ్ Vs పంజాబ్ (1967)

2) సుప్రీంకోర్టు మొదటిసారిగా న్యాయసమీక్షాధికారాన్ని వినియోగించింది – సజ్జన్‌సింగ్ Vs రాజస్థాన్ (1964)

3) రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. అయితే మౌలిక స్వరూపాన్ని మార్చరాదు. కేశవానంద భారతి Vs కేరళ

4) ప్రాథమిక హక్కులు రాజ్యాంగ స్వరూపంలో భాగం – మినర్వామిల్స్ Vs కేంద్ర ప్రభుత్వం (1980)

**61.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) రాష్ట్రపతిని ఎన్నుకునే విధానాన్ని ఐర్లాండ్ నుంచి గ్రహించాం.

2) రాష్ట్రపతిని తొలగించే విధానాన్ని అమెరికా నుంచి గ్రహించాం.

3) రాష్ట్రపతి వ్యవస్థను అమెరికా నుంచి గ్రహించాం.

4) రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి అధికారాలను 'జర్మనీ' నుంచి గ్రహించాం.

**62.** రాష్ట్రపతి ఎన్నికల్లో వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేల ఓటు విలువకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) ఉత్తర్‌ప్రదేశ్ – 208  2) మిజోరం – 8  3) నాగాలాండ్ – 9  4) అరుణాచల్‌ప్రదేశ్ – 9

**63.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) రాష్ట్రపతి ఎన్నికల్లో దిల్లీ, పాండిచ్చేరి శాసనసభ్యులు 1992 నాటి 70వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పాల్గొంటున్నారు.

2) 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్లను గణిస్తారు.

3) ఆర్టికల్ 62 ప్రకారం రాష్ట్రపతి ఎన్నికల వివాదాలను సుప్రీంకోర్టులో పరిష్కరించుకోవాలి.

4) 2012లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీ ఓటు విలువ – 708

**64.** రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలోని సభ్యులు-

1) లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు

2) ఎన్నికైన ఎమ్మెల్సీలు

3) ఎన్నికైన ఎమ్మెల్యేలు

4) అందరూ

**65.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1969లో మనదేశంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఒకేసారి ఖాళీ ఏర్పడింది.

2) రాష్ట్రపతిగా పోటీచేసే అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని 40 మంది నియోజక గణ సభ్యులు ప్రతిపాదించి మరో 40 మంది బలపరచాలి.

3) రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానాన్ని ఏ సభలో అయితే ప్రవేశపెడతారో ఆ సభలోని మొత్తం సభ్యుల్లో $\frac{1}{4}$ వ వంతు సంతకాలు చేయాలి.

4) 1971లో అప్పటి రాష్ట్రపతి వి.వి. గిరిపై మహాభియోగ తీర్మానం నోటీస్ ఇచ్చారు.

**66.** 1773 రెగ్యులేటింగ్ యాక్ట్ ప్రకారం 1774లో కలకత్తాలోని ఫోర్ట్ విలియంలో ఏర్పాటు చేసిన తొలి సుప్రీంకోర్టులో నియమితులైన న్యాయమూర్తుల్లో లేనివారెవరు?

1) సర్ ఎలిజా. ఇంఫే

2) రాబర్ట్ చాంబర్స్, జాన్ హైడ్, లైమెస్టర్

3) మాన్‌సన్

4) రాబర్ట్ చాంబర్స్, జాన్ హైడ్, లైమెస్టర్; మాన్‌సన్

**67.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) భారత న్యాయవ్యవస్థ నిర్మాణం బ్రిటన్‌ను పోలి ఉంటుంది.

2) భారత న్యాయవ్యవస్థ పనివిధానం అమెరికాను పోలి ఉంటుంది.

3) భారత న్యాయవ్యవస్థ పితామహుడు కారన్ వాలీస్.

4) భారత న్యాయవ్యవస్థను ప్రవేశపెట్టినవారు కారన్ వాలీస్.

**68.** 1973లో ఇందిరాగాంధీ ప్రభుత్వం తొలిసారిగా సీనియార్టీ సంప్రదాయాన్ని విస్మరించి జూనియర్ ఎ.ఎన్. రేను ప్రధాన న్యాయమూర్తిగా నియమించింది. అయితే కిందివారిలో ఎ.ఎన్. రే కంటే సీనియర్లు అయిన, విస్మరించిన న్యాయమూర్తుల్లో లేని వారు ఎవరు?

1) జె.ఎం. షేలర్ 2) ఎస్.ఎం. సిక్రీ 3) ఎ.ఎన్. గ్రోవర్ 4) కె.ఎస్. హెగ్డే

**69.** "సుప్రీంకోర్టు జడ్జిగా తన నియామకాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి ఆల్తమస్ కబీర్ అడ్డుకున్నారు" అని సంచలన వ్యాఖ్యలు చేసిన గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) భాస్కర్ భట్టాచార్య 2) భిమల్ చతుర్వేది

3) జెల్లా గూటిన్ 4) రణదేవ్

**70.** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన ఏ న్యాయమూర్తిని కేంద్రం తిరస్కరించింది?

1) అరుణ్ మిశ్రా 2) రోహింటన్ నారిమన్

3) గోపాల సుబ్రహ్మణ్యం 4) ఎ.కె. గోయె

**71.** పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి 2014 – 2015 నివేదికలో సరికానిది ఏది?

1) నిధుల బదలాయింపు విషయంలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది.

2) నిధుల బదలాయింపులో సిక్కిం అద్భుత పనితీరు చూపింది.

3) నిధులు మినహాయిస్తే మిగిలిన అంశాల్లో కేరళ అగ్రస్థానంలో ఉంది.

4) నిధుల బదలాయింపులో తమిళనాడు అగ్రస్థానంలో ఉంది.

**72.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 'గ్రామ్ ఉదయ్‌సే – భారత్ ఉదయ్' అనే నినాదాన్ని మోదీ ఇచ్చారు.

2) 14వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం కేంద్ర నికర పన్నుల ఆదాయంలో రాష్ట్రాల వాటాను 32% నుంచి 42% పెంచారు.

3) ఒక్కో గ్రామపంచాయతీకి రానున్న 5 ఏళ్లలో ఏటా 5 లక్షలు రూపాయలు వెచ్చించనున్నారు.

4) నరేంద్రమోదీ ప్రభుత్వం సుమారు 300 సమూహాలను 'రూర్బన్ క్లస్టర్ల'గా అభివృద్ధిపరచనున్నారు.

**73.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

ఎ) ప్రాచీన భారత్‌లో గ్రామీణ ప్రభుత్వాలను చోళులు, పట్టణ ప్రభుత్వాలను మౌర్యులు అభివృద్ధిపరిచారు.

బి) రిప్పన్ రూపొందించిన 1882 స్థానిక ప్రభుత్వాల చట్టాన్ని భారతదేశ స్థానిక ప్రభుత్వాలకు మాగ్నాకార్టాగా పేర్కొంటారు.

సి) స్థానిక ప్రభుత్వాల పనితీరుపై అధ్యయనం కోసం 1907లో ఏర్పడిన రాయల్ కమిషన్‌కు అధ్యక్షులుగా చార్లెస్ హాబ్ హౌస్ వ్యవహరించారు.

1) ఎ 2) బి 3) సి 4) ఎ, బి

**74.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1909 మింటో మార్లే సంస్కరణల ద్వారా స్థానిక సంస్థల్లో తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నిక విధానం ప్రవేశపెట్టారు.

2) 1919 మాంటేంగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల ద్వారా స్థానిక సంస్థల పాలనను తొలిసారిగా రాష్ట్ర జాబితాలోకి మార్చారు.

3) CDP అంటే Community Development Programme.

4) NESS అంటే National Educational Service Scheme.

**75.** 1977, డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం స్థానిక సంస్థల పనితీరుపై అధ్యయనం కోసం 18 మంది సభ్యులతో అశోక్ మెహతా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చేసిన 132 సిఫార్సుల్లో లేనిది-

1) రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలి. దీనిలో మండల పరిషత్ కీలకమైన అంచె.

2) స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీరహితంగా నిర్వహించాలి.

3) స్థానిక సంస్థల పదవీకాలం 4 సంవత్సరాలుగా ఉండాలి.

4) అభివృద్ధి విషయంలో గ్రామ పంచాయతీని యూనిట్‌గా కాకుండా సబ్ యూనిట్‌గా పరిగణించాలి.

**76.** పార్లమెంటుకు సంబంధించి కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) ఇది ఫ్రెంచ్ పదం పార్లర్ నుంచి ఆవిర్భవించింది.

2) 1921లో పార్లమెంట్ భవనానికి బ్రిటిష్ వైస్రాయ్ ఛెమ్స్‌ఫర్డ్ శంకుస్థాపన చేయగా, 1927లో లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు.

3) భారత పార్లమెంటుపై ఉగ్రవాదులు 2001లో దాడి చేశారు.

4) పార్లమెంటు భవనం రూపకర్త ఎడ్విన్ హేచర్.

**77.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1952, ఏప్రిల్ 3న రాజ్యసభ ఏర్పడింది.

2) 1952, ఏప్రిల్ 17న లోక్‌సభ ఏర్పడింది.

3) 1952, మే 13న పార్లమెంట్ మొదటి సమావేశం జరిగింది.

4) పార్లమెంటు గురించి ఆర్టికల్ 80 తెలియజేస్తుంది.

**78.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 1853 చార్టర్ చట్టం ద్వారా మనదేశంలో కేంద్రంలో మొదటిసారిగా లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు.

2) 1892 ఇండియన్ కౌన్సిల్ చట్టం ద్వారా మనదేశంలో తొలిసారిగా పరోక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టారు.

3) 1909 మింటో మార్లే సంస్కరణల ద్వారా రాష్ట్రాల్లో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.

4) 1919 మాంటేంగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం ద్వారా కేంద్రంలో తొలిసారిగా ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.

**79.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) సాధారణ బిల్లుల విషయంలో ఆర్టికల్ 108 ప్రకారం పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం స్పీకర్ అధ్యక్షతన జరుగుతుంది.

2) 1961లో జరిగిన పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశానికి జి.వి. మౌలాంకర్ అధ్యక్షత వహించారు.

3) 1961లో వరకట్న బిల్లు విషయంపై ఉభయసభల సంయుక్త సమావేశం జరిగింది.

4) ఇంతవరకు జరిగిన 3 ఉభయ సభల సంయుక్త సమావేశాల్లో అన్ని బిల్లులకు అనుకూలంగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఓటు వేశారు.

**80.** భారత పార్లమెంటు నియమావళిలో 'జీరో అవర్' అనే దానికి సంబంధం లేనిది-

1) ఇది సభలో ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రారంభమవుతుంది.

2) దీన్ని మనం బ్రిటన్ నుంచి గ్రహించాం.

3) ఇది 1962లో భారత పార్లమెంటరీ సంప్రదాయంలో ఆవిర్భవించింది.

4) ఏ విధమైన నోటీసులు లేకుండానే ఎలాంటి ప్రశ్నలైనా అడగవచ్చు.

**81.** కిందివాటిలో విధానసభ సభ్యుల సంఖ్యకు సంబంధించి సరికానిది ఏది?

1) రాజస్థాన్ 200 2) మహారాష్ట్ర 288 3) కర్ణాటక 222 4) నాగాలాండ్ 60

**82.** పదవిలో ఉన్న శాసనసభకు మాత్రమే ఒక సమావేశానికి మరొక సమావేశానికి మధ్య 6 నెలలు మించరాదు. కానీ రద్దయిన శాసనసభకు ఆ నిబంధన వర్తించదని 2002లో ఏ శాసనసభ విషయంలో ఎ.పి.జె. అబ్దుల్ కలాం అడిగిన సలహా మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది?

1) గుజరాత్ 2) కేరళ 3) మహారాష్ట్ర 4) పంజాబ్

**83.** ఏ ఆర్టికల్ ప్రకారం భారతదేశ వార్షిక, ఆర్థిక నివేదికైన బడ్జెట్‌ను ప్రవేశపెడతారు?

1) ఆర్టికల్ 112 2) ఆర్టికల్ 121 3) ఆర్టికల్ 211 4) ఆర్టికల్ 120

**84.** కిందివాటిలో సరికానిది ఏది?

1) భారత్‌లో అధిక కాలం స్పీకర్‌గా విధానసభకు పనిచేసింది – అబ్దుల్ హసీమ్ అలీ

2) మనదేశంలో మొదటి మహిళా స్పీకర్‌గా విధానసభకు పనిచేసింది – షాణోదేవి

3) మనదేశంలో విధానసభకు ఎక్కువ కాలం స్పీకర్‌గా పనిచేసిన మహిళ – పద్మజా నాయుడు

4) స్పీకర్‌ను విధానసభ సభ్యులు సాధారణ మెజారిటీ ద్వారా తొలగించగలరు

**85.** కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆంధ్ర రాష్ట్ర విధాన సభకు తొలి స్పీకర్ – ఎన్. వెంకట్రామయ్య

2) ఆంధ్రప్రదేశ్ మొదటి స్పీకర్ – అయ్యదేవర కాళేశ్వరరావు

3) ఆంధ్రప్రదేశ్ చివరి స్పీకర్ – కాశీనాథ్‌రావు వైద్య

4) ఆంధ్ర రాష్ట్ర చివరి స్పీకర్ – ఆర్. లక్ష్మీనరసింహం దొర

**86.** మనదేశంలో ఏ లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో గణనీయమైన మార్పులు వచ్చి రాష్ట్రాల్లో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి?

1) 3వ　2) 4వ　3) 5వ　4) 6వ

**87.** రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు రూపొందించే కేంద్ర అధికారానికి సంబంధం లేని ఆర్టికల్-

1) 251　2) 249　3) 250　4) 252

**88.** ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ సవరణ ద్వారా 1976లో రాష్ట్ర జాబితాలో నుంచి ఉమ్మడి జాబితాలో చేర్చిన 5 అంశాల్లో లేనిది-

1) జనాభా నియంత్రణ　2) అడవులు　3) విపత్తులు　4) తూనికలు, కొలతలు

**89.** భారత ప్రభుత్వం రూపొందించే ఆదాయపన్ను చట్టాలు భారత్‌లో శాఖలను కలిగి ఉన్న విదేశీ సంస్థలకు కూడా వర్తిస్తాయని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) వాల్‌కర్ – ఉత్తర్ ప్రదేశ్　2) వాడియా – బాంబే

3) దీపక్ చందా – గుజరాత్　4) అవినాష్ ముఖర్జీ – పశ్చిమ్ బంగా

**90.** కేంద్ర జాబితాలో చక్కెర పరిశ్రమను యాదృచ్ఛికంగా జాతీయం చేయడాన్ని Pith and Substance సిద్ధాంతం ప్రకారం సమర్థనీయమేనని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?

1) కేతన్ ఈశ్వర్ – ఉత్తర్‌ప్రదేశ్　2) ప్రఫుల్ల కుమార్ – మహారాష్ట్ర

3) చరణ్ వొప్రో – మధ్యప్రదేశ్　4) రాజీవ్ తివారీ – ఉత్తర్‌ప్రదేశ్

**91.** ఒక రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలనపై ఎన్ని రోజులకు ఒకసారి ఎవరు ఎవరికి నివేదిక పంపాలి?

1) ప్రతి 6 నెలలకు గవర్నరు రాష్ట్రపతికి పంపాలి

2) ప్రతి 6 నెలలకు ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి పంపాలి

3) ప్రతి సంవత్సరం గవర్నరు రాష్ట్రపతికి పంపాలి

4) ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి పంపాలి

**92.** గవర్నరును సంప్రదించి షెడ్యూల్డ్ ఏరియా పరిధిని రాష్ట్రపతి విస్తరించవచ్చు. షెడ్యూల్డ్ తెగలపై పూర్తి అధికారాలు ఎవరికి ఉంటాయి?

1) రాష్ట్ర ప్రభుత్వానికి　2) గవర్నరుకు　3) రాష్ట్రపతికి　4) కేంద్ర ప్రభుత్వానికి

**93.** Tribal Co – operative Marketing Development Federation of India 2005కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) గిరిజనుల ఉత్పత్తులను పెంచడం, వారిని దళారులను నుంచి కాపాడటం.

2) ఉపాధి లేని ఎస్టీలకు రుణ సౌకర్యం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.

3) ఇది దేశంలోనే అతి పెద్ద సంస్థ.

4) 2004లో గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ట్రైబల్ వెల్ఫేర్‌ను వేరు చేశారు.

**94.** 'రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్' కింద ఎస్టీ, ఎస్సీ అభ్యర్థులకు సైన్స్, ఇంజినీరింగ్ టెక్నాలజీ, హ్యుమానిటీస్, సోషల్ సైన్స్‌లో ఎం.ఫిల్. పీహెచ్‌డీ, డిగ్రీ చదివినవారికి స్కాలర్‌షిప్ అందిస్తారు. అయితే యూజీసీ ఎంతమంది ఎస్టీ, ఎస్సీ విద్యార్థులను ఎంపిక చేస్తుంది?

1) 2000, 667　2) 2000, 668　3) 2000, 666　4) 667, 2000

**95.** 'నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్' పథకం విదేశాల్లో ఉన్నత విద్యకు సంబంధించి ఎస్టీ విద్యార్థులకు మాత్రమే ఉద్దేశించింది. ఈ పథకం ద్వారా ప్రతి ఏడాది ఎంతమంది ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు?

1) 14　2) 15　3) 16　4) 17

**96.** కింది వాక్యాల్లో భారత ప్రధానమంత్రికి సంబంధించి సరైంది-

1) పార్లమెంట్ ప్రత్యక్ష పద్ధతిలో ప్రధానమంత్రిని ఎన్నుకుంటుంది.

2) లోక్‌సభ ప్రత్యక్ష పద్ధతిలో ప్రధానిని ఎన్నుకుంటుంది.

3) రాజ్యసభ ప్రత్యక్ష పద్ధతిలో ప్రధానిని ఎన్నుకుంటుంది.

4) భారత రాష్ట్రపతి ప్రధానమంత్రిని నియమిస్తారు.

**97.** భారత సుప్రీంకోర్టు సమావేశాలు న్యూదిల్లీలో జరుగుతాయి. కానీ ఇతర ప్రదేశాల్లో జరగాలంటే...

1) లోక్‌సభ ఆమోదం తెలపాలి.

2) అన్ని రాష్ట్రాల హైకోర్టులు అనుమతి ఇవ్వాలి.

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో మెజారిటీ వారు అంగీకరించాలి.

4) భారత రాష్ట్రపతి ప్రత్యేక ఆమోదం తెలపాలి.

**98.** మనదేశంలోని రాష్ట్రాల్లో ఉన్న ఆగంతుక నిధి (Contingency Fund)ఎవరి నియంత్రణలో ఉంటుంది?

1) రాష్ట్ర ముఖ్యమంత్రి
2) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3) రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి
4) రాష్ట్ర గవర్నర్

**99.** కిందివాటిలో గవర్నర్ అర్హతకు సంబంధించి సరైన వాక్యమేది?

1) శాసనసభలో సభ్యుడై ఉండాలి.
2) లోక్‌సభ సభ్యుడిగా ఉండాలి.
3) కనీసం 35 ఏళ్లు నిండి ఉండాలి.
4) ఆ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయి ఉండాలి.

**100.** ఏదైనా రాష్ట్ర విధానసభకు అధ్యక్షత వహించేది ఎవరు?

1) గవర్నరు
2) ముఖ్యమంత్రి
3) స్పీకరు
4) హైకోర్టు న్యాయమూర్తి

**101.** 65 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న ప్రణాళికా సంఘం రద్దై, దాని స్థానంలో 2015, జనవరి 1న ఏర్పడిన సంస్థ ఏది?

1) జాతీయ సలహా మండలి
2) నీతి ఆయోగ్
3) జాతీయ భద్రతా మండలి
4) జాతి పునరుద్ధరణ సంఘం

**102.** దేశ ప్రణాళికా శకంలో ప్రవేశపెట్టిన ప్రాంతీయ ప్రణాళికా ముఖ్య లక్ష్యం?

1) అన్ని ప్రాంతాల ఆదాయాన్ని సమానం చేయడం

2) అన్ని ప్రాంతాలకు పెట్టుబడి సమానం చేయడం

3) వెనుకబడిన ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయడం

4) అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి

**103.** కిందివాటిలో నీతి ఆయోగ్‌కు సంబంధించి సరైంది ఏది?

ఎ) అభివృద్ధి విధానాలను గ్రామస్థాయి నుంచి రూపకల్పన చేయడం.

బి) రాష్ట్రాలు పటిష్టంగా ఉండేలా ప్రభుత్వ పనితీరును మార్చడం.

సి) అభివృద్ధి ప్రక్రియలో ఎన్ఆర్ఐలను భాగస్వామ్యులను చేయడం.

డి) దేశాభివృద్ధి వ్యూహాత్మక విధానాలను రూపొందించడం.

1) ఎ, బి, సి, డి సరైనవి
2) ఎ, బి, సి మాత్రమే సరైనవి
3) ఎ, సి మాత్రమే సరైనవి
4) ఎ, బి మాత్రమే సరైనవి

**104.** అటల్ పింఛన్ యోజన పథకం గురించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) 2015, మే 9న కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రకటించింది.

బి) ఇది చందాదారుల వృద్ధాప్యంలో వారి ఆదాయ భద్రత కోసం ఉద్దేశించింది.

సి) కుటుంబంలో గరిష్ఠంగా ఒక వ్యక్తి మాత్రమే ఈ పథకంలో చేరడానికి అర్హులు.

డి) చందాదారుడి మరణానంతరం కూడా ఆ వ్యక్తి భాగస్వామి జీవించినంత కాలం పింఛన్ పొందుతారు.

1) ఎ, బి, సి మాత్రమే సరైనవి  2) బి, సి, డి మాత్రమే సరైనవి

3) అన్నీ సరైనవి  4) ఎ, బి, మాత్రమే సరైనవి

**105.** మనదేశ 6వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో ప్రభుత్వం చేర్చిన వినూత్న భావన?

1) నిరంతర ప్రణాళిక  2) శక్తి ప్రణాళిక  3) దీర్ఘదర్శి ప్రణాళిక  4) ప్రజా ప్రణాళిక

**106.** స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం అనుసరించిన పారిశ్రామిక విధాన తీర్మానాల మౌలిక స్వభావానికి నాందిగా పేర్కొనే పారిశ్రామిక విధానం ఏది?

1) 1945, ఏప్రిల్ 21  2) 1947, మార్చి 1  3) 1947, ఆగస్టు 20  4) 1946 ఏప్రిల్ 1

**107.** స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో మొదటి పారిశ్రామిక తీర్మానాన్ని ఎప్పుడు చేశారు?

1) 1947, డిసెంబరు 10  2) 1948, నవంబరు 14

3) 1948, ఏప్రిల్ 6  4) 1950, జనవరి 2

**108.** కిందివాటిలో భారత పారిశ్రామిక తీర్మాన ప్రధాన లక్ష్యం కానిదేది?

1) త్వరితగతిన శీఘ్ర పారిశ్రామికాభివృద్ధి  2) సంతులిత పారిశ్రామిక నిర్మాణం

3) ఆర్థిక శక్తి కేంద్రీకరణ నివారణ  4) సామ్యవాద రాజ్యస్థాపన

**109.** భారతదేశంలో మొదటి పారిశ్రామిక తీర్మానం పరిశ్రమలను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?

1) 4  2) 10  3) 16  4) 13

**110.** పరిశ్రమల జాతీయం అనే భావన ఏ పారిశ్రామిక తీర్మానానికి సంబంధించింది?

1) 1956  2) 1977  3) 1980  4) ఏదీకాదు

**111.** భారత ప్రభుత్వం 'నూతన ఆర్థిక సంస్కరణలు' ప్రవేశపెట్టడానికి కారణాలు ఏమిటి?

ఎ) వ్యాపార చెల్లింపుల శేషంలో ప్రతికూలత  బి) విదేశీ మారకం గణనీయంగా పడిపోవడం

సి) గల్ఫ్ విపత్తు  డి) ప్రపంచ బ్యాంకు ఒత్తిడి

1) బి  2) ఎ, బి  3) ఎ  4) అన్నీ

**112.** భారత ప్రభుత్వం విదేశీ మూలధనానికి రాయితీలు కల్పించడం ద్వారా ప్రపంచీకరణకు ఎప్పుడు బీజం వేసింది?

1) 1980  2) 1990  3) 1994  4) 1956

**113.** పబ్లిక్ సంస్థల యాజమాన్యం, ఆస్తులతోపాటు నిర్వహణ భారాన్ని ప్రైవేటుపరం చేసే ప్రైవేటీకరణ ప్రక్రియను మొదటగా ఆచార్య 'పీటర్ డ్రకర్' ఏ గ్రంథంలో ప్రస్తావించారు?

1) వెల్త్ ఆఫ్ నేషన్స్ (Wealth of Nations)

2) ఎంప్లాయిమెంట్ (Employment)

3) ద ఏజ్ ఆఫ్ డిస్‌కంటిన్యూటీ (The age of Discontinuty)

4) ప్రిన్సిపల్స్ ఆఫ్ ఎకనామిక్స్ (Principals of Economics)

**114.** ప్రైవేటీకరణను మొదటగా అమలు చేసిన దేశం?

1) అమెరికా 2) ఇంగ్లండ్ 3) జర్మనీ 4) రష్యా

**115.** కిందివాటిలో ప్రైవేటీకరణకు సంబంధించిన అంశం ఏది?

1) ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు విక్రయించడం

2) ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు లీజుకు ఇవ్వడం

3) ప్రభుత్వం, ప్రైవేటులను కలిపి సంస్థను నిర్వహించడం

4) అన్నీ

**116.** భారతదేశంలో నికర సాగుభూమి పరిమాణం ఎంత? (మిలియన్ హెక్టార్లలో)

1) 328.73 2) 139.9 3) 305.9 4) 101

**117.** భారతదేశ వ్యవసాయ రంగ లక్షణం ఏమిటి?

ఎ) స్త్రీ, పురుషులు సమాన వేతనాలు పొందుతున్నారు

బి) సగటు కమత పరిమాణం క్రమేణా పెరుగుతుంది

సి) ఎక్కువ భూమి నీటిపారుదల వసతుల ద్వారా సాగు అవుతుంది

డి) జాతీయాదాయంలో వ్యవసాయరంగ వాటా క్రమేణా తగ్గుతుంది

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ, బి, సి, డి 4) డి మాత్రమే

**118.** భారత వ్యవసాయ రంగంపై ఆధారపడిన జనాభా ప్రస్తుతం ఏ విధంగా ఉంది?

1) 50% కంటే ఎక్కువగా 2) 40% కంటే తక్కువగా

3) 60% కంటే తక్కువగా 4) 50% కంటే తక్కువగా

**119.** భారత జీడీపీలో వ్యవసాయ రంగం వాటా ఎంత ఉంది?

1) 17.4% 2) 22.8% 3) 28% 4) 12.6%

**120.** మనదేశంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండే భూవిస్తీర్ణం?

1) తగ్గుతుంది 2) స్థిరంగా ఉంది 3) పెరుగుతుంది 4) వేగంగా తగ్గుతుంది

**121.** భారత ప్రభుత్వం 1960 – 70 దశకం మధ్య కాలంలో ఆహార ధాన్యం దిగుబడి పెంచడానికి అవలంబించిన 'నూతన వ్యవసాయ' వ్యూహాన్ని ఏమని పిలుస్తారు?

1) హరిత విప్లవం 2) సస్య విప్లవం 3) గోధుమ విప్లవం 4) అన్నీ

**122.** భారత ప్రభుత్వం వ్యవసాయోత్పత్తి పెంచడానికి 'సాంద్ర వ్యవసాయ' జిల్లాల కార్యక్రమాన్ని (IADP) ని ఎప్పుడు ప్రారంభించింది?

1) 1965 2) 1960 3) 1966 4) 1963

**123.** భారత ప్రభుత్వం (IADP) ని ఏ ప్రాంతంలో అమలు చేయలేదు?

1) ఆంధ్రప్రదేశ్ – పశ్చిమ గోదావరి 2) ఛత్తీస్‌గఢ్ – రాయ్‌పూర్

3) ఉత్తర్‌ప్రదేశ్ – అలీగఢ్ 4) ఒడిశా – భువనేశ్వర్

**124.** సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకాన్ని రాజస్థాన్‌లోని పాళీ జిల్లాను ఏ పంట కోసం ఎంపిక చేశారు?

1) జొన్న 2) రాగులు 3) సజ్జలు 4) మొక్కజొన్న

**125.** ప్రపంచంలో హరిత విప్లవాన్ని (గ్రీన్ రెవల్యూషన్) ప్రారంభించిన మొదటి దేశం ఏది?

1) మెక్సికో 2) భారతదేశం 3) రష్యా 4) ఇజ్రాయెల్

**126.** సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1951 2) 1985 3) 1956 4) 1965

**127.** సమగ్ర పంటల బీమా పథకం ఏ రకమైన పంటలకు వర్తిస్తుంది?

1) ఆహార ధాన్యాలు 2) నూనెగింజలు

3) ఆహార ధాన్యాలు, నూనెగింజలు 4) అన్ని రకాల పంటలకు

**128.** సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎప్పుడు రద్దు చేశారు?

1) 1997 2) 1972 3) 1976 4) 1985

**129.** సమగ్ర పంటల బీమా పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది?

ఎ) సహకార, గ్రామీణ, వాణిజ్య బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారికే వర్తిస్తుంది

బి) పంట విలువకు సమాన విలువ బీమా చేయడం జరుగుతుంది

సి) ఈ పథకం ఖరీఫ్ పంట కాలంలో అమల్లోకి వచ్చింది

డి) 15 రాష్ట్రాలు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేశాయి

ఇ) బ్యాంకుల ద్వారా రుణం పొందుతున్న వారికి ఈ పథకం వర్తిస్తుంది

1) సి, ఇ 2) ఎ, బి, సి 3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి, డి, ఇ

**130.** జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1989 – 90 2) 1999 – 2000 3) 2001 – 02 4) 2004 – 05

**131.** 2011 జనాభా లెక్కల నినాదం ఏమిటి?

1) our country – our population

2) our country – our economy

3) our country – our future

4) our country – competetive world

**132.** 2011 జనాభా లెక్కల సేకరణకు అయిన వ్యయం-

1) సుమారు రూ.2,200 కోట్లు 2) సుమారు రూ.5,800 కోట్లు

3) సుమారు రూ.12,000 కోట్లు 4) సుమారు రూ.9,000 కోట్లు

**133.** 2011 జనాభా లెక్కలు సేకరించడానికి సగటున ఒక వ్యక్తికి ఖర్చయిన మొత్తం-

1) రూ.30 2) రూ.18.19 3) రూ.60.45 4) రూ.10.50

**134.** 2011 జనాభా లెక్కలను ఎన్ని భాషల్లో సేకరించారు?

1) 24 2) 12 3) 16 4) 18

**135.** 2011 తుది జనాభా లెక్కల వివరాలను ఎప్పుడు ప్రకటించారు?

1) 2011, ఏప్రిల్ 1 2) 2015, మార్చి 5

3) 2014, జులై 11 4) 2013, ఏప్రిల్ 30

www.eenadupratibha.net

**136.** కిందివాటిలో వెనుకబాటుతనానికి ప్రధాన కారణాలు-

ఎ) చాలా ఎక్కువ తలసరి ఆదాయం

బి) మూలధన కొరత

సి) మానవ వనరుల, సహజ వనరుల అల్ప వినియోగం

1) ఎ, బి మాత్రమే
2) ఎ, బి, సి
3) బి, సి మాత్రమే
4) సి, ఎ

**137.** కిందివాటిలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఏది అత్యవసర లక్షణంగా ఉంది?

1) పట్టణ, సెమీ పట్టణ ప్రాంతాలు కలిసి ఉండటం

2) ప్రభుత్వం, ప్రైవేటు రంగాలు కలిసి పనిచేయడం

3) మూలధన వస్తువులు, వినియోగ వస్తువులు కలిసి ఉండటం

4) శ్రమ సాంద్రత, మూలధన సాంద్రత పద్ధతులు కలిసి అమల్లో ఉండటం

**138.** ఆర్థిక అభివృద్ధిని సూచించేది ఏమిటి?

1) సాంకేతిక మార్పులు మాత్రమే
2) పరిమాణాత్మక, గుణాత్మక మార్పులు
3) పరిమాణాత్మక మార్పులు మాత్రమే
4) గుణాత్మక మార్పులు మాత్రమే

**139.** శిశు లింగనిష్పత్తిని కిందివాటిలో దేని ప్రకారం నిర్వహించవచ్చు?

1) శూన్యం నుంచి 4 ఏళ్ల వయసు గ్రూపు ఉన్న ప్రతి 1000 మంది బాలురకు అదే వయసు గ్రూపులో ఉండే బాలికల సంఖ్య

2) శూన్యం నుంచి 6 ఏళ్ల వయసు గ్రూపు ఉన్న ప్రతి 1000 మంది బాలికలకు అదే వయసు గ్రూపులో ఉండే బాలుర సంఖ్య

3) శూన్యం నుంచి 4 ఏళ్ల వయసు గ్రూపు ఉన్న ప్రతి 1000 మంది బాలికల అదే వయసు గ్రూపులో ఉండే బాలుర సంఖ్య

4) శూన్యం నుంచి 6 ఏళ్ల వయసు గ్రూపు ఉన్న ప్రతి 1000 మంది బాలురకు అదే వయసు గ్రూపులో ఉండే బాలికల సంఖ్య

**140.** అంతర్జాతీయ వర్తకంతో సంబంధం ఉన్న ఆర్థిక వ్యవస్థలో జీడీపీతో పోలిస్తే, జీఎన్‌పీ హెచ్చుగా లేదా తక్కువగా ఉండటానికి కారణం?

1) నికర విదేశీ మిగులు
2) తరుగుదల రేటు
3) పారిశ్రామిక రంగ వృద్ధి
4) వ్యవసాయ రంగవృద్ధి

**141.** కిందివాటిని సక్రమంగా జతపరచండి.

1) ది ట్రేడ్ యూనియన్ యాక్ట్ — ఎ) 1926

2) ది పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ — బి) 1972

3) ది పేమెంట్ గ్రాట్యుటీ యాక్ట్ — సి) 1948

4) కనీస వేతన చట్టం — డి) 1936

1) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
2) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
3) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4) 1-ఎ, 1-డి, 3-బి, 4-సి

**142.** అసంఘటిత కార్మిక సామాజిక భద్రతా చట్టం 2008లో అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడింది. ఇందులో ఏ వయసు వారిని సభ్యులుగా చేర్చవచ్చు?

1) 21 – 60
2) 18 – 60
3) 14 – 60
4) 12 – 60

**143.** 1890లో 'లోఖాండే' ద్వారా భారతదేశంలో మొదటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. దాని పేరేంటి?

1) లోఖాండే లేబర్ అసోసియేషన్ 2) ప్రింటర్స్ యూనియన్
3) బాంబే మీల్స్ హండ్ అసోసియేషన్ 4) సొసైటీ ఆఫ్ రైల్వే సర్వెంట్

**144.** 1918లో కార్మికుల సంక్షేమంలో అహ్మదాబాద్ కార్మికుల ద్వారా 'మజ్దూర్ మహాజన సంఘ్'ను స్థాపించిన వారెవరు?

1) బాలగంగాధర్ తిలక్ 2) మహాత్మా గాంధీ 3) ఎం.ఎన్. రాయ్ 4) లోఖాయ్ పాండే

**145.** భారతదేశ కార్మిక ఉద్యమ పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?

1) ఎన్.ఎం. లోఖాండే 2) ఎస్.ఎస్. బెంగాలీ 3) కారల్ మార్క్స్ 4) ముస్సోలినీ

**146.** కిందివాటిలో ప్రణాళిక ఆవశ్యకత కానిది ఏది?

1) పేదరిక విషవలయాలను ఛేదించి ఆర్థికాభివృద్ధిని సాధించడం
2) ఉద్యోగిత పెంచడం
3) సంతులిత వృద్ధిని సాధించడం
4) ఆదాయ – సంపద వ్యత్యాసాలను పెంచడం

**147.** విలువ ఆధారిత పన్ను (VAT)ను మొదట ఏ దేశంలో ప్రవేశపెట్టారు?

1) జర్మనీ 2) భారత్ 3) ఫ్రాన్స్ 4) అమెరికా

**148.** కిందివారిలో జాతీయ అభివృద్ధి మండలిలో సభ్యత్వం లేనివారు-

1) రాష్ట్రాల ముఖ్యమంత్రులు 2) ప్రణాళిక సంఘం సభ్యులు
3) కేంద్రపాలిత ప్రాంత పాలకులు 4) రాష్ట్ర కేబినేట్ మంత్రులు

**149.** 2004, జనవరి 20న కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా, ఎన్ని PURA Cluster లను గుర్తించి అభివృద్ధి చేయాలని సంకల్పించింది?

1) 2000 2) 3000 3) 1000 4) 4000

**150.** భారతదేశం సూచనాత్మక ప్రణాళికను ఏ ప్రణాళికా కాలం నుంచి అమలు చేస్తుంది?

1) 6వ 2) 7వ 3) 8వ 4) 9వ

## సమాధానాలు

1-1; 2-3; 3-1; 4-2; 5-4; 6-4; 7-2; 8-1; 9-4; 10-3; 11-4; 12-2; 13-1; 14-2; 15-4; 16-2; 17-4; 18-1; 19-1; 20-4; 21-1; 22-2; 23-3; 24-2; 25-1; 26-1; 27-4; 28-3; 29-3; 30-4; 31-1; 32-4; 33-2; 34-2; 35-2; 36-1; 37-2; 38-3; 39-3; 40-1; 41-1; 42-2; 43-2; 44-2; 45-1; 46-2; 47-2; 48-3; 49-2; 50-3; 51-4; 52-3; 53-4; 54-3; 55-1; 56-3; 57-3; 58-4; 59-4; 60-2; 61-4; 62-4; 63-3; 64-3; 65-2; 66-3; 67-4; 68-2; 69-1; 70-3; 71-4; 72-3; 73-2; 74-4; 75-2; 76-4; 77-4; 78-3; 79-2; 80-2; 81-3; 82-1; 83-1; 84-3; 85-4; 86-2; 87-1; 88-3; 89-2; 90-1; 91-3; 92-4; 93-2; 94-1; 95-2; 96-4; 97-3; 98-4; 99-3; 100-3; 101-2; 102-4; 103-2; 104-3; 105-2; 106-1; 107-3; 108-4; 109-1; 110-4; 111-4; 112-1; 113-3; 114-2; 115-4; 116-2; 117-4; 118-4; 119-1; 120-3; 121-4; 122-2; 123-4; 124-1; 125-1; 126-2; 127-3; 128-1; 129-3; 130-2; 131-3; 132-1; 133-2; 134-3; 135-4; 136-2; 137-2; 138-2; 139-4; 140-1; 141-4; 142-3; 143-3; 144-2; 145-1; 146-4; 147-3; 148-4; 149-4; 150-3.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**